# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి**

కులకచర్ల, డిసెంబర్ 8 : ప్రతిపక్షహోదాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి బీఆర్‌ఎస్ కార్యకర్త కృషిచేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కులకచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో గురుదత్త ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కులకచర్ల, చౌడాపూర్ మండలాల బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ స్కీములు ప్రజలకు ఏవిధంగా అందుతున్నాయో తెలుసుకొని వాటిని ప్రజలకు అందించేందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పథకాలు ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధంగా ఉండాలని, ప్రజల తరపున పోరాటం చేయాలని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అండగా నిలుస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ రాందాస్‌నాయక్, బీఆర్‌ఎస్ చౌడాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, బీఆర్‌ఎస్ నాయకులు రాజప్ప, మాలె కృష్ణయ్యగౌడ్, సారా శ్రీనివాస్, మేగ్యానాయక్, గుండుమల్ల నర్సింహులు, వివిధ గ్రామాల బీఆర్‌ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

## దివ్యాంగులకు ఫిజియోథెరపీ శిబిరం


ఫిజియోథెరపీ నిర్వహిస్తున్న మల్లేశం

బొంరాస్‌పేట, డిసెంబర్ 8 : మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో శుక్రవారం ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు. ఫిజియోథెరపిస్టు మల్లేశం దివ్యాంగులకు ఫిజియోథెరపీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులైన చిన్నారులకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఐఈడీ టీచర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.


జీహెచ్‌ఎం శంకర్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ రాములమ్మాశేఖర్, ఉపాధ్యాయులు

## ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

కులకచర్ల, డిసెంబర్ 8 : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన గురువులకు మంచి గుర్తింపు ఉంటుందని చాకల్‌పల్లి సర్పంచ్ రాములమ్మా శేఖర్ అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్‌పల్లి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జీహెచ్‌ఎం శంకర్ బదిలీపై వెళ్లడంతో ఆయనను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన ఉపాధ్యాయులను జీవితంలో ఎల్లప్పుడూ గుర్తించుకుంటారని తెలిపారు. సమాజంలో గురువుల పాత్ర చాలా విలువైనదని అన్నారు. చాకల్‌పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన జీహెచ్‌ఎం శంకర్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామచందర్, రాజు, పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రయ్య, సుధాకర్, కృష్ణయ్య, సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

మర్పల్లి, డిసెంబర్ 8 : మండలంలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన అప్పల్లి గంగమ్మ (110) శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి గంగమ్మ అంత్యక్రియలకు రూ.5వేలు పంపించగా, స్థానిక నాయకుడు సురేశ్‌కుమార్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్‌తో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు. కార్యక్రమంలో శేఖర్, సమేల్, మల్లేశం, సమ్మయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో..**

పెద్దేముల్ : మండల కేంద్రానికి చెందిన పడగాళ్ల లాలప్ప శుక్రవారం మృతి చెందగా, ఈ విషయాన్ని విష్ణు అన్న యువసేన సభ్యుల ద్వారా తెలుసుకొన్న పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని విష్ణు అన్న యువసేన సభ్యులతో కలిసి అందజేశారు. విష్ణు అన్న యువసేన సభ్యులు నరేశ్, అరుణ్, జైపాల్, తరుణ్, చిన్నా, శ్రీకాంత్, బాల్‌రాజ్, అనిల్, మోసిన్, ఉదయ్, రాములు, రామచంద్రి, రత్నప్ప పాల్గొన్నారు.


పెద్దేముల్ : లాలప్ప కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న యువసేన సభ్యులు

## ఘనంగా కార్తిక వనభోజనం


వన భోజనాలు చేస్తున్న విద్యార్థులు

వికారాబాద్, డిసెంబర్ 8 : జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లి సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ రమణమ్మ ఆధ్వర్యంలో కార్తిక వనభోజనం కార్యక్రమాన్ని విద్యార్థులు శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉన్న ఈ పాఠశాలలో ప్రతి ఏటా జరుపుకొనే 'వన భోజనం' ఈసారి 640 మంది విద్యార్థినులు కార్తిక వనభోజనం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమణమ్మ మాట్లాడుతూ వనభోజన కార్యక్రమం విద్యార్థుల్లో స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ వనభోజనం కార్యక్రమం సంఘం లక్ష్మీబాయి(ఎస్ఎల్‌బీ)కే ప్రత్యేకమన్నారు. కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శివ పార్వతుల కల్యాణం

నందిగామ, డిసెంబర్ 8: నందిగామ మండల కేంద్రంలోని శ్రీ శివ రామ ఆంజనేయ స్వామి దేవాలయ 7వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో పూజలు, హోమాలు చేశారు. కార్యక్రమలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, సురేశ్ పాల్గొని పూజలు చేశారు.

## రేపు బీఆర్‌ఎస్ సమావేశం

మంచాల, డిసెంబర్ 8 : ఇబ్రహీంపట్నంలోని కళ్లెం జంగారెడ్డి గార్డెన్‌లో ఆదివారం నిర్వహించే బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్‌లు అధిక సంఖ్యలో హాజరు కావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. సమావేశానికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీ చేపట్టే కార్యక్రమాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు.

## యాత్రికులకు అన్నదానం

ధారూరు, డిసెంబర్ 8: ధారూరు మెథడిస్టు చర్చి 101వ జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు ఎంవైఆర్ అరుణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ధారూరు మండల పరిధిలోని ధారూరుస్టేషన్–దోర్నాల్ గ్రామాల మధ్య వెలసిన మెథడిస్టు చర్చి జాతరకు వచ్చే భక్తులు, యాత్రికులకు అన్నదానం చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని దానాల కన్న అన్నదానం మహాగొప్పదని అన్నారు. భక్తులు, యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్వరూప్ కుమార్, ప్రసాద్‌కుమార్ ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులకు సహకరించాలి




కడ్తాల్, డిసెంబర్ 8: గ్రామ పంచాయతీలో చేపట్టే పారిశుద్ధ్య పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారితోపాటు పలు కాలనీల్లో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చిదిద్దడంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఎక్కడిపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థ పదార్థాలను వేయరాదని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌లో చెత్తను వేయాలని సూచించారు. సకాలంలో ఇంటి పన్నుల చెల్లించి గ్రామాభివృద్ధిలో తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వార్డు సభ్యుడు రామచంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# మిల్లెట్స్‌తో సంతోషకరమైన జీవితం

**డీఆర్‌డీవోలో ఘనంగా చిరుధాన్యాల వనభోజన సమ్మేళనం**

సైదాబాద్, డిసెంబర్ 8: అంతర్జాతీయ మిల్లెట్స్ స్వచ్ఛతా పఖ్వాడా–2023 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీవో టౌన్‌షిప్ ఎస్టేట్ నర్సరీలో 'మిల్లెట్స్ మిలన్' (చిరుధాన్యాల వనభోజన సమ్మేళనం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (ఆర్‌డీ) చీఫ్ ఇంజినీర్, ఎస్టేట్ మేనేజర్ డాక్టర్ షేక్ గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ప్రతి ఒక్కరూ సాధారణ ఆహార పదార్థాలకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్‌లను స్వీకరించి..ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా సంతోషకరమైన జీవితాన్ని గడపాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు సాధారణ ఆహార పదార్థాలకు ప్రత్యామ్నాయంగా, మిల్లెట్ ఆధారిత భోజనాన్ని ఏర్పాటుచేసి, అనంతరం వివిధ చెట్ల, మొక్కలు, హైబ్రిడ్ పువ్వులను వారికి అందజేశారు. అనంతరం స్థానికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఓపెన్ డే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. డీఆర్‌డీవో ల్యాబ్ డైరెక్టర్లు జీఏ శ్రీనివాస మూర్తి, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ అనిల్ ఖురానా తదితరులు పాల్గొన్నారు.


కంచన్‌బాగ్ డీఆర్‌డీవోలోని ఎస్టేట్ నర్సరీలో అధిక సాంద్రతతో సాగు చేయడిన ఆకుకూరలు, కూరగాయలను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో ఎస్టేట్ మేనేజర్ డాక్టర్ షేక్ గౌస్ మొహిద్దీన్, ల్యాబ్ డైరెక్టర్లు తదితరులు

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.260 of 2022**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar. **... Disputant**
And
Mohammed Meeraj and others **... Opponents**

**NOTICE**

To
1) Mohammed Meeraj, S/o Mohammed Yousuf aged 38 years, Occ: Secondary Grade Teacher, (Emp. Id: 1754807) O/o Mandal Praja Parisath School at Gaddamedi Thanda (V), Bomraspet (M), Vikarabad (D), R/o H.No.2-42, Beside Govt. Hospital, Kosgi (V&M), Narayanapet (D).
2) Sabina Begum, D/o M.A. Sattar, aged 32 years, Occ: Secondary Grade Teacher (Emp. Id: 1759093) O/o C.P.S U/M Kodagal (V&M), Vikarabad (D), R/o H.No.6-5-66/3A, Habeebnagar, Mahabubnagar Town & Dist.
3) K. Venkataiah S/o K. Hanmanppa, aged 38 years, Occ: Secondary Grade Teacher, (Emp. Id:1754880), O/o U.P.S. Erlapally (V), Bomraspet (M), Vikarabad (D), R/o H.No.4-22/1, Gandhinagar Colony, Harjanwada, Pothireddypally (V), Kosgi (M), Narayanpet (D).
4) MD. Alimoddin, S/o MD. Shamshoddin, aged 31 years, Occ: Secondary Grade Teacher (Emp. Id:1761703), O/o Mandal Praja Parisath School at Lothukunta Thanda (V), Bomraspet (M), Vikarabad (D), R/o H.No.4-22/1, Gandhi nagar Colony, Harjanwada Pothireddypally (V), Kosgi (M), Narayanpet (D), R/o H.No.4-55, Bomraspet (V&M), Vikarabad (D).
5) B. Rajendra Babu, S/o B. Eswaraiah, aged 41 years, Occ: Secondary Grade Teacher, (Emp. Id:1754884) O/o Primary School, Sandra Kunta Tanda (V), Bomraspet (M), Vikarabad (D), R/o H.No.2-79, Amlikunta (V), Kosgi (M), Narayanpet (D).
6) P. Anil Kumar S/o P. Chandraiah, aged 51 years, Occ: Secondary Grade Teacher, (Emp. Id:1754880), O/o G.U.P.S. Bomraspet (V&M), Vikarabad (D), R/o H.No. 3-37, Teachers Colony, Pargi (V&M), Vikarabad Dist.
...**Opponents No.1 to 6**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **23-12-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415